
పెదగంట్యాడ సచివాలయం-2 వద్ద బారులు తీరిన పింఛన్ దారులు


సీతానగరం సచివాలయం వేచి ఉన్న పింఛన్ దారులు


పెదగంట్యాడ సచివాలయం-2 వద్ద పెన్షన్లు పంపిణీ చేస్తున్న సచివాలయ సిబ్బంది


అక్కిరెడ్డిపాలెం సచివాలయంలో కిక్కిరిసిన పింఛన్‌దారులు

మండుటెండలో ఆపసోపాలు

కోడి కూతతో నిద్రలేచి ఇంటి ముంగిట్లో అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు పింఛన్ అందుకున్నారు. తెల్లారక ముందే మంచంపైన వయోవృద్ధులు, దివ్యాంగులు పింఛన్ నగదు తీసుకున్నారు. ఆస్పత్రిలో ఉన్నా పింఛన్ పొందారు. నిన్నటి వరకూ ఆహా..అనిపించెన్.. నేడు పచ్చమూకల కాలనాగుల విషకూటమి కుట్రలు ఫలితంగా నరకం..చూపించెన్ అన్న మాదిరిగా మారింది. ప్రభుత్వం ఇస్తున్న నగదే ఆధారంగా జీవనం సాగించే అర్హులు..మందులు, ఆరోగ్య ఖర్చులకు ఎదురుచూసే దీనులు ఈ నెల పింఛన్ కోసం సచివాలయాల వద్ద పడిగాపులు పడే దుస్థితి సృష్టించారు. ఎర్రని సూరీడు నిప్పులు చెరుగుతున్న మండుటెండలో అడుగులు వేయలేని పండుటాకులు, ఎలాంటి సాయంలేనిదే కదలలేని దివ్యాంగులు మరో వైపు.. మలమలమాడుతూ పడిన కష్టాలు వర్ణనాతీతం...రెండో రోజు గురువారం కూడా అవ్వాతాతలు, దివ్యాంగులు, వితంతవులు పెన్షన్ల కోసం ఇబ్బందులు పడ్డారు. అభాగ్యులపై చంద్రబాబుఅండ్‌కో అక్కసు కక్కుతున్న వైనాన్ని పింఛనుదారులంతా ఎండగడుతున్నారు. చంద్రబాబుకు మా ఉసురు తగలకమానదంటూ శాపనార్థాలు పెడుతున్నారు.

- పింఛను కోసం అవ్వాతాతల అవస్థలు
- చంద్రబాబు కుట్రపై ఆగ్రహం
- మా ఉసురు తగలకమానదని శాపనార్థాలు


68వ వార్డు పెద్ద అక్కిరెడ్డిపాలెం సచివాలయం బయట పింఛన్ కోసం క్యూ కట్టిన లబ్ధిదారులు

పెదగంట్యాడ: ప్రతి నెలా ఒకటో తేదీన ఉదయాన్నే ఇంటి వద్దకు వచ్చి పింఛన్ డబ్బులు అందించే వాలంటీర్ల పై చంద్రబాబు అండ్ బ్యాచ్ కక్ష కట్టి వారి సేవలను అడ్డుకున్న ఫలితంగా మండలంలో పింఛన్‌దారులు నరకయాతనను అనుభవిస్తున్నారు. ఎవరిపైనా ఆధార పడకుండా సగర్వంగా బతికే దారిని చూపి సామాజిక భరోసా కల్పించిన సొమ్ము నాలుగో తేదీ వరకూ అందకపోవడంతో వారంతా ఆందోళన చెందుతున్నారు. సమయానికి డబ్బులు లేకపోవడంతో మందులు ఎలా కొనుక్కోవాలో, కనీస అవసరాలు ఎలా తీర్చుకోవాలో తెలియక దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. ఐదేళ్లా తమను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న జగన్ ప్రభుత్వంపై ఉన్న అక్కసు, వలంటీర్లపై ఉన్న కడుపుమంటతో చంద్రగ్రహణంలా దాపురించిన బాబు అండ్ ఎల్లో బ్యాచ్‌పై లబ్ధిదారులు రగిలిపోతున్నారు.

తప్పని ఇబ్బందులు

అక్కిరెడ్డిపాలెం: రెండో రోజు గురువారం కూడా అవ్వా తాతలు, దివ్యాంగులు, వితంతువులకు పింఛను ఇబ్బందులు తప్పలేదు. పెద్దఅక్కిరెడ్డిపాలెం సచివాలయంలో ఉదయం నుంచే పింఛన్‌దారులు క్యూ కట్టారు. ఎండ ఎక్కువగా ఉండడంతో ఆపసోపాలు పడ్డారు. పలువురు చెట్లనీడను ఆశ్రయించారు. ప్రతినెలా ఒకటో తేదీనే వలంటీర్లు ఇంటి తలుపుతట్టి మరీ పింఛను అందజేసేవాళ్లు.. చంద్రబాబు ఫిర్యాదు పుణ్యామా అని ఇన్ని ఇబ్బందులు పడాల్సి వస్తోందని వృద్ధులు, దివ్యాంగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎండలో అష్టకష్టాలు పడాల్సి వస్తోందని, మాపై చంద్రబాబుకుఎంతకంత కక్ష అని నిలదీస్తున్నారు.

పండుటాకులపై ప్రతాపమా..

అగనంపూడి: పింఛనుదారులు గత ప్రభుత్వ హయాంనాటి రోజులు గుర్తు చేసుకుని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పింఛనుదారులు ఎండనకవాననక పింఛను కోసం ఎన్నో అవస్థలు పడ్డారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక పింఛన్ల పంపిణీ ప్రక్రియ పూర్తిగా మార్చేసింది. ప్రతినెలా ఒకటో తేదీనే వలంటీర్ల ద్వారా ఇంటికే వెళ్లి పింఛన్లు అందజేసింది. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు ఇల్లు కదలకుండానే పెన్షన్ డబ్బులు అందేవి. జగన్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక వలంటీర్ల వ్యవస్థ రద్దుకు కుట్ర పన్నాడు. ఆ కుట్రలో భాగంగా వలంటీర్ల ద్వారా పంపిణీ జరిగే పెన్షన్లను ఆపేవిధంగా ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయించాడు. ఈ కారణంగా వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వార్డు సచివాలయాల వద్ద ఉదయం నుంచి పడిగాపులు కాసే పరిస్థితిని చూసి నాటి చంద్రబాబు హయాంలో పింఛన్ల కోసం పడిన పాట్లను గుర్తు చేసుకుంటున్నారు. జీవీఎంసీ 85వ వార్డు పూడి-1 పింఛన్లలను గురువారం సచివాలయ సిబ్బంది లబ్ధిదారులకు అందజేశారు. చాలా మంది వృద్ధులు సచివాలయాల వద్ద ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

జీవీఎంసీ 86వ వార్డు పరిధి భరత్‌నగర్ సచివాలయంలో గురువారం పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు.


వడ్లపూడి సచివాలయంలో పింఛన్లు తీసుకుంటున్న లబ్ధిదారులు

ప్రశాంతినగర్ వార్డు సచివాలయ పరిధిలోని కొండయ్యవలసకు చెందిన వృద్ధులు ఉదయం నుంచి వార్డు సచివాలయం వద్ద పింఛన్ కోసం వేచి ఉండాల్సి వచ్చింది. ఓ పక్క మండే ఎండలకు తోడు ఉక్కపోతతో పండుటాకులు విలవిల్లాడిపోయారు.

సచివాలయాల్లో కొనసాగుతున్న పింఛన్ల పంపిణీ

కూర్మన్నపాలెం : జీవీఎంసీ 87వ వార్డులో వడ్ల


ప్రశాంతినగర్ వార్డు సచివాలయం వద్ద పడిగాపులుకాస్తున్న పండుటాకులు

వలంటీర్లే అన్నీ చూసుకునే వారు..



ఈ ఎండల్లో సచివాలయం వద్దకు వెళ్లి పెన్షన్ తెచ్చుకోవడం కష్టంగా ఉంది. చంద్రబాబు తన రాజకీయ స్వార్థం కోసం ఇలాంటి కుట్రలు చేసి మాలాంటి వారికి ఇబ్బందులు పెట్టడం సరికాదు. గంటల కొద్దీ క్యూలైన్‌లో నిలబడి పెన్షన్ తీసుకోవాల్సి వచ్చింది. మొన్నటి వరకూ వలంటీర్లు ప్రతి నెలా క్రమం తప్పకుండా కోడి కూయకముందే ఇంటి వద్దకు వచ్చి పెన్షన్ డబ్బులు ఇచ్చేవారు. టీడీపీ నాయకులు రాజకీయ కుట్రలు చేసి ప్రజా సేవ చేసే వలంటీర్లను పక్కన పెట్టించడం దుర్మార్గం.

–దుర్గయ్య, సీతానగరం


ప్రశాంతినగర్ సచివాలయం వద్ద వృద్ధులు..

క్లుప్తంగా

స్వర్ణ నూకాంబిక అమ్మవారి ఉత్సవాలు ప్రారంభం


ఘటాలను ఊరేగిస్తున్న తిప్పల వంశీరెడ్డి

పెదగంట్యాడ : జీవీఎంసీ 74వ వార్డు పరిధిలోని దయాల్‌నగర్ క్వారీ రోడ్డులో వేంచేసి యున్న స్వర్ణ నూకాంబిక అమ్మవారి ఆలయ ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కొత్త అమావాస్యను పురస్కరించుకుని అమ్మవారికి విశేష పూజలు చేశారు. అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు చెల్లించుకున్నారు.

దేశ చరిత్రలో ఉక్కు ఉద్యమం మరో మైలురాయి

కూర్మన్నపాలెం : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ అడ్డుకునేందుకు కార్మికులు చేస్తున్న ఉద్యమం దేశ చరిత్రలో మరో మైలురాయిగా నిలుస్తుందని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు పేర్కొన్నారు. కూర్మన్నపాలెం కూడలి వద్ద జరుగుతున్న ఉక్కు రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 1,148వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో సంస్థకు చెందిన పలు విభాగాల కార్మికులు పాల్గొని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ ఉక్కు పరిరక్షణ ఉద్యమం దేశంలో ఓ చెరగని అధ్యాయనమన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలో ఆరుగురి ఎంపిక

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు అగనంపూడి సమీపంలోని గొన్నా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఆరుగురు విద్యార్థులకు ఉద్యోగావకాశాలు లంభించినట్టు కళాశాల కార్యదర్శి గొన్నా హేమచంద్ నాయుడు తెలిపారు. సంస్థ బుధ, గురువారల్లో 65 మంది బీటెక్ విద్యార్థులకు ఇంటర్వ్యూలు ఆరుగుర్ని ఎంపిక చేసిందని చెప్పారు. ఈ సందర్భంగా ఎంపికై న విద్యార్థులను ఆయన అభినందించారు.

ఉక్కు ఉద్యోగులకు వెంటనే వేతనాలు చెల్లించాలి

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు వెంటనే వేతనాలు చెల్లించాలని 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి. గంగారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన గురువారం సీఎండీ అతుల్ భట్‌కు లేఖ అందించారు. ఉక్కు అధికారులు, కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులకు యాజమాన్యం సకాలంలో జీతాల చెల్లించకపోవటం ఆందోళన కలిగిస్తున్నదన్నారు. యాజమాన్యం ఉద్దేశపూర్వకంగా చేస్తున్న చర్యలను ఖండిస్తున్నామన్నారు.

బొర్రమాంబ అమ్మవారికి మంగళసూత్రం బహూకరణ


బొర్రమాంబ వనం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

అగనంపూడి: అగనంపూడి అష్ట గ్రామాల ఆరాధ్య దైవం, కొంగు బంగారం బొర్రమాంబ అమ్మవారికి ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్, ఆధ్యాత్మికవేత్త కొయ్య వెంకట కృష్ణారెడ్డి బంగారు మంగళ సూత్రాలను బహూకరించారు. ఈ సందర్భంగా దిబ్బపాలెం (బొరమ్మపాలెం)లోని బొర్రమాంబ అమ్మవారి వనం వద్ద అమ్మవారికి పూజలు చేసి చీర, సారెలు సమర్పించి, పసిడి మంగళసూత్రాలను అలంకరింపజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలలో నిర్వహించనున్న అమ్మవారి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి మంగళసూత్రాలను బహూకరించినట్లు చెప్పారు.కార్యక్రమంలో తిప్పల అరుణా గురుమూర్తిరెడ్డి, దివ్య, ఆలయ కమిటీ చైర్మన్ చిత్తా గణేష్, కమిటీ ప్రతినిధులు గుర్రం పద్మావతి, గ్రామ, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

దమ్మున్న నాయకుడు జగన్


క్రిస్టియన్ మైనార్టీ సెల్ సమావేశంలో మాట్లాడుతున్న గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్

- క్రిస్టియన్ మైనార్టీ సెల్ సదస్సులో మంత్రి గుడివాడ అమర్‌నాథ్


అమర్‌నాథ్‌ను ఆశీర్వదిస్తున్న క్రైస్తవులు

అక్కిరెడ్డిపాలెం: మంచి జరిగితేనే ఓటయ్యమన్న దమ్మున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖా మంత్రి, గాజువాక నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఇప్పటి వరకు దేశ చరిత్రలోనే ఇలా ఓటు అడిగిన నాయకుడు లేడన్నారు. గురువారం 69వ వార్డు షీలానగర్‌లోని విశాఖ డెయిరీ స్కూల్ వద్ద గల ఆడిటోరియంలో విశాఖ జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గం సేవకుల సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో అన్ని మతాలను సమానంగా చూశారన్నారు. ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీలు పాస్టర్లను గుర్తించిందిలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక పాస్టర్ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారికి గౌరవ వేతనాలు అందజేస్తున్నారన్నారు. దీనిపై చంద్రబాబు తీవ్రంగా తప్పుబడుతూ హేళన చేశారన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో క్రిస్టియన్, మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించారన్నారు. రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రిస్టియన్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారికి సంక్షేమానికి జగన్‌మోహన్ రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. క్రిస్టియన్ల సంక్షేమానికి జగన్‌మోహన్ రెడ్డి చేసిన కృషి ఏ ముఖ్యమంత్రి చేయలేదన్నారు. రాష్ట్రంలో క్రిస్టియన్, మైనార్టీలంతా జగన్‌మోహన్ రెడ్డి వెంటే ఉన్నారన్నారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్యలు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా జగన్ పాలన చేపట్టారన్నారు. రాష్ట్రానికి మరో 20 ఏళ్లు ముఖ్యమంత్రిగా జగనే ఉంటారన్నారు. గాజువాకలో నియోజకవర్గంలో గుడివాడ అమర్‌నాథ్‌ను, ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీలక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం క్రిస్టియన్ మత పెద్దలు అమర్‌నాథ్‌కు విజయం చేకూరాలని ప్రార్థనలు చేసి దీవెనలు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన పలువురు దైవజనులు కూడా అమర్ విజయం సాధించాలని ఆశీర్వదించారు. వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అద్దేపల్లి రవిబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డేవిడ్ రాజ్, పార్టీ గాజువాక మాజీ సమన్వయకర్త ఉరుకూటి రామచంద్రారావు (చందు), మొల్లి చిన్న, గుడివాడ లతీష్, భూపతిరాజు శ్రీనివాసరావు, బలిరెడ్డి నాగేశ్వరరావు, ఎస్.రాజు, బ్యూలా, ఏ.శంకర్, ప్రేమ రాజు, ప్రభాకర్, హరీష్, దొడ్డి రమణ పాల్గొన్నారు.

తనయుడి కోసం విస్తృత ప్రచారం

అక్కిరెడ్డిపాలెం: సార్వత్రిక ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న గుడివాడ అమర్‌నాథ్ గెలిపించాలని అమర్ మాతృమూర్తి గుడివాడ నాగమణి అక్కిరెడ్డిపాలెం గ్రామ పెద్దలకు విజ్ఞప్తి చేశారు. గురువారం సాయంత్రం 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం, పంచవటీలలో గ్రామ పెద్దల నివాసాలకు వెళ్లి వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ స్థానికులైన గుడివాడ కుటుంబం నుంచి మూడో తరం అమర్‌నాథ్ మంత్రిగా రాష్ట్ర వ్యాప్తంగా మంచి పేరుప్రఖ్యాతలు సాధించారన్నారు. అమర్ తండ్రి మాజీ మంత్రి స్వర్గీయ గుడివాడ గురునాథరావుకు అక్కిరెడ్డిపాలెంతో పాటు గాజువాకతో మంచి అనుబంధం ఉండేదన్నారు. అమర్‌నాథ్‌కు తామంతా అండగా ఉంటామని నాగమణికి హామీ ఇచ్చారు. కామాడ రాంబాబు, పిల్లా అప్పలరాజు కుటుంబాలను కలిశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జ్ గుడివాడ లతీష్, నాయకులు సంద్రాన నూకరాజు, వరదాడ వెంకటరమణ, ఈటి శ్యామలరావు, ఈటి శ్రీరాములు, నేలపాటి సత్యవతి, నేలపాటి శ్యాంబాబు, విశ్వేశ్వరరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.


గ్రామ నాయకుడు కామాడ రాంబాబు కుటుంబ సభ్యులను కలిసిన గుడివాడ నాగమణి


పిల్లా అప్పలరాజు కుటుంబ సభ్యులతో గుడివాడ నాగమణి

ఘనంగా మరిడిమాంబ మహోత్సవం


అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చింతలపూడి, భక్తులు

ఉక్కునగరం: స్థానిక సెక్టార్-5 ట్రైవీక్లీ మార్కెట్ సమీప మరిడిమాంబ అమ్మవారి ఉత్సవం గురువారం ఘనంగా జరిగింది. వేకువజామున ప్రత్యేక పూజలతో అమ్మవారి ఉత్సవం ప్రారంభమైంది. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. కార్యక్రమంలో భాగంగా మహిళలు లలితా సహస్రనామ పారాయణ, మరిడిమాంబ భజన మండలి వారిచే భజన నిర్వహించారు. మధ్యాహ్నం ఏర్పాటు చేసిన అన్నసమారాధనలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కూచిపూడి అకాడమి పసుమర్తి వెంకటరమణ మూర్తి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. మాజీ ఎమ్మెల్యే చింతపూడి వెంకట్రామయ్య, నాయకులు రావాడ శివ, బ్రహ్మయ్య, బలిరెడ్డి సత్యనారాయణలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎం.గణేష్, కార్యదర్శి బి. ఈశ్వరరావు, అప్పలనాయుడు, సంజీవరావు పాల్గొన్నారు.

కనకంబరాల అలంకరణలో బాలాజీ



అక్కిరెడ్డిపాలెం: షీలానగర్ ఎస్టీబీఎల్‌లోని శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలోని తిరుమల బాలాజీను కనకంబరాలతో విశేష అలంకరించారు. గురువారం స్వామివారి జన్మనక్షత్రం శ్రవణా నక్షత్రం సందర్భంగా దివ్యక్షేత్రంలో సాయంత్రం స్వామివారికి శ్రీదేవి, భూదేవి సహిత శాంతి కళ్యాణం నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి విశేషంగా భక్తులు పాల్గొని కళ్యాణం వీక్షించారు. శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రం ట్రస్ట్ ప్రతినిధుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి.

అమర్‌కు జన నీరాజనం


70వ వార్డులో కరపత్రం అందజేసి ఓటు అడుగుతున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి అమర్‌నాథ్


70వ వార్డులో పాదయాత్రగా సాగుతున్న ఎన్నికల ప్రచారం

- 70వ వార్డులో ప్రచారానికి విశేష స్పందన
- హారతులిచ్చి ఆహ్వానం పలికిన మహిళలు


అమర్‌కు హారతులిస్తున్న మహిళలు

గాజువాక : వైఎస్సార్‌సీపీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రచారం 70వ వార్డులో ఉత్సాహభరితంగా సాగింది. వార్డు కార్పొరేటర్ ఉరుకూటి రామచంద్రరావు (చందు) ఆధ్వర్యంలో డ్రైవర్స్ కాలనీ, దశమికొండ, ఎల్బీఎస్ నగర్‌లలో నిర్వహించిన ఈ ప్రచారంలో అమర్‌నాథ్‌కు మహిళలు హారతులు పట్టారు. పూల వర్షం కురిపిస్తూ జనం నీరాజనం పలికారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ఎన్నికల కరపత్రాన్ని అందజేసి తన విజయానికి సహకరించాలని కోరారు.

గాజువాక అభివృద్ధికి అనేక కార్యక్రమాలు

ఈ సందర్భంగా అమర్‌నాథ్ మాట్లాడుతూ గాజువాక అభివృద్ధికి గుడివాడ కుటుంబం అనేక కార్యక్రమాలు చేసిందన్నారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య ఈ ప్రాంతాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపించాలని, నియోజకవర్గంలో మరుగున పడివున్న మరికొన్ని సమస్యలను పరిష్కారిస్తానని అన్నారు. నియోజకవర్గం ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఎవరికి ఏ అవసరం వచ్చినా తనకు తెలియజేస్తే వెంటనే ఆదుకుంటానని అన్నారు. జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత డ్వాక్రా మహిళలకు రుణ విముక్తి కలిగించారన్నారు. మహిళా పక్షపాతి జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే మహిళలకు మరింత మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉరుకూటి అప్పారావు, నాయకులు వీవీఎస్ఎం రాజా, రెడ్డి జగన్నాథం, పాల్‌ఘాట్ కృష్ణ, మొల్లి చిన్న, సిరసపల్లి శ్రీనివాస్, ఉరుకూటి అప్పలనాయుడు, నీలాతి అచ్చిబాబు, కొణతాల రాము, బాబులునాయుడు, పీతల శ్రీను, పల్లా రమణ, భోగి జనార్థన్, భాస్కరరావు, దొరబాబు, రంగాల పైడిరాజు, భూషణం, కె.ఎస్.నాయుడు, మాడిశ రాము, గోశాల మోహన్ కృష్ణ, మొల్లి ఆనంద్, కర్రి ప్రసాద్, కుప్పిలి సత్యనారాయణ, ఐఎస్ఎన్ రాజు, రవి కుమార్, గోపి, చట్టి అప్పలనాయుడు, సత్యం, చట్టి మురళి, రాములమ్మ, కటికల కల్పన, శిరీష, రాజ్యలక్ష్మి, రాజేశ్వరమ్మ, దేవకి, వాణి, విమలా థామస్, ఉమ, సంతోషి, వాసంతి, బుజ్జమ్మ, చట్టి కనక తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్‌హౌస్ ప్రైవేటు చేతుల్లోకి వెళితే దేశ భద్రతకు ప్రమాదం

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ గెస్ట్‌హౌస్‌లు ప్రైవేటు చేతుల్లోకి వెళితే దేశ భద్రతకు ప్రమాదమని స్టీల్ సీఐటీయూ గౌరవాధ్యక్షుడు జె. అయోధ్యరామ్ ఆందోళన వ్యక్తం చేశారు. స్టీల్‌ప్లాంట్ ఆస్తులు ఒక్కొక్కటి ప్రైవేటు చేతుల్లోకి మారుస్తున్న క్రమంలో ఉక్కు హౌస్, గంగవరం గెస్ట్‌హౌస్‌లు 30 ఏళ్ల పాటు లీజుకు ఇవ్వడానికి యాజమాన్యం టెండర్లు పిలవడాన్ని సీఐటీయూ నాయకులు వ్యతిరేకించారు. ఈ సందర్భంగా గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంగవరం గెస్ట్‌హౌస్ నుంచి తూర్పు నౌకాదళం ప్రధాన స్థావరం పూర్తిగా కనిపిస్తుందన్నారు. ఈ పరిస్థితుల్లో ఆ గెస్ట్‌హౌస్ ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇవ్వడం ఏ మాత్రం సమర్థణీయం కాదన్నారు. పాతిక వేల కోట్ల పరిశ్రమను 50 వేల కోట్లకు తీసుకువెళ్లాల్సిన ఉక్కు మంత్రిత్వశాఖ, స్టీల్‌ప్లాంట్ యాజమాన్యాలు కేవలం రెండు కోట్ల కోసం గెస్ట్‌హౌస్‌లు ప్రైవేటువారికి ఇవ్వడాన్ని ఆయన ఎద్దేవా చేశారు. యాజమాన్యం లీజు ప్రతిపాదన విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి యు. రామస్వామి, అధ్యక్షుడు వై.టి. దాస్ తదితరులు పాల్గొన్నారు.